జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

గురువారం 17 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03


# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన విపుల్ గౌడ్



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన "నౌకరి ధో - నషా నహి " అనే కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి విపుల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విపుల్ గౌడ్ తో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ , యువజన కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ నరాల నీహార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థులు శివచరణ్, మిట్టపల్లి వెంకటేష్ , ఆంక్షా రెడ్డి ఉన్నారు .

# మాదిగలను మోసం చేస్తే ..
# భారీ మూల్యం తప్పదు..




**నమ్మక ద్రోహం చేశారు.. నిద్ర లేకుండా చేస్తాం..**

**ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాం**

**నిజామాబాద్ నుంచి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదని,అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయకుండా అణచివేస్తున్నారని ఎమార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్స్ లో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ విభాగాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. నమ్మక ద్రోహానికి గురైన మాదిగలు ఎంతటి త్యాగలకైనా వెనుకాడరని, మాదిగలను మోసం చేసిన వారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన



## మహిళలపై జరుగుతున్న
# అత్యాచారాలను అరికట్టాలి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆధునిక ప్రపంచంలో మహిళలు అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్న ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రక్షణ కల్పించకపోగా అవమాన పరుస్తున్నారుదేశంలో ఉన్న మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలను అరికట్టే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట రాములు గారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 4వ మహాసభ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదాహరణకు బిల్కిస్ మాను కేసు విషయంలో నిందితులను విడుదల చేయించడమే కాకుండా సన్మానాలు చేయడం, ద్వారా మన దేశ మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా నేటి ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని, గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో దేశంలో అనేక మహిళలపై హత్యలు హత్యాచారాలు దాడులకు వ్యతిరేకంగా నిరంతరం మహిళల కోసం ఆందోళన చేస్తూ ఐద్వా ప్రత్యేక స్థానం సంపాదించుకుంది రానున్న కాలంలో కూడా నిరంతరం పోరాటాలు చేస్తూ మహిళలకు అండగా మేమున్నామంటూ ప్రతి సమస్య పైన స్పందిస్తూ మహిళా చైతన్యం కోసం పోరాటాలు నిర్వహించే విధంగా ఉండాలని వారు అన్నారు. అనంతరం సభను ఉద్దేశిస్తూ జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ. జిల్లాలో వస్తున్న మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ నిరంతరం సంఘ అభివృద్ధికై పోరాటాల చేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలోప్రభుత్వ పథకాలు అమలు జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మున్నూరు కాపుల అభ్యున్నతికి
# తోడ్పాటు అందించాలి



**మున్నూరుకాపు సంఘం కార్యదర్శి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్**

ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :

మున్నూరు కాపులు ఇంతకుముందు శీనన్న అధ్యక్షులుగా ఉన్నప్పుడు కలిసికట్టుగా ఉండి మున్నూరు కాపులు అభివృద్ధికి తోడ్పాటు అందించారో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రతి ఒక్క మున్నూరు కాపు సోదరులు మున్నూరు కాపుల

## గంజ్ ను తనీఖీ చేసిన
# మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** గాంధీ గంజ్ ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉండాలి లేని యెడల కఠిన చర్యలు తప్పవని లేబర్ ఇన్చార్జి నీ మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలోని పాత గంజ్ లో బుదవారం ఉదయం మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి అకస్మీక తనీఖీలతో హడలెత్తించారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గా భాధ్యతలు స్వీకరించిన తరువాత కురగాయాల క్రయ విక్రయాలు జరిగే గంజ్ లో తొలిసారి తనిఖీలు చేపట్టారు. చైర్మెన్ వెంట మార్కేట్ కమిటి అధికారులు పాల్గోన్నారు.



# శివాజీ బీడీ యాజమాన్య వైఖరిని నిరసిస్తూ బీడీ కార్మికుల ధర్నా




**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో**

శివాజీ కంపెనీ బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న తునికాకు, పని దినాలు, వేజ్ స్లిప్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మికులతో ర్యాలీగా వెళ్లి శివాజీ కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు%ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ గత కొంతకాలంగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీలు చుట్టే కార్మికులకు నెలలో కేవలం 8 నుండి 12 పనిదినాలు మాత్రమే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతు, కుటుంబాలు గడపడమే కష్టమైపోతుందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా లే ఆఫ్ కొనసాగిస్తూ కార్మికులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. వెంటనే 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1000 బీడీలకు ఇస్తున్న 600 గ్రాముల తునికాకులో 600 బీడీలే తయారవుతున్నా యన్నారు. మిగతా 400 బీడీలకు కార్మికులే బయటకొని తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని ఆరోపించారు. కార్మికులకు వెయ్యి బీడీలకు సరిపోయేంత తునికాకు తంబాకు, దారం లాంటి ముడి సరుకులు యాజమాన్యమే అందివ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు వేతన స్లిప్పులు ఇవ్వకపోవడంతో నెలలో వారికి వేతనం ఎంత వస్తుందో తెలియడం లేదన్నారు. బ్యాంకులో డబ్బులు తెచ్చుకునే సందర్భంలో అయోమయానికి గురవుతున్నారన్నారు. వెంటనే కార్మికులందరికీ వేజ్ స్లిప్స్ అందివ్వాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల విషయమై యాజమాన్యంతో సాయంత్రం వరకు చర్చలు కొనసాగుతున్నాయి. సానుకూల నిర్ణయం రాకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజేశ్వర్ , ఎం.వెంకన్న, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తన్న, ఎం.సుధాకర్ యూనియన్ నాయకులు డి.కిషన్, బి.మల్లేష్, సాయన్న, బి.మురళి, మల్లవ్వ, భారతి, లలిత, అమూల్య, సావిత్రి, స్వప్న, జమున, లక్ష్మి, సుధారాణి మరియు 600 మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్ లో బిజెపి సభ్యత్వ నమోదు






**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**నగరంలోని 25వ డివిజన్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టారు. బిజెపి జిల్లా శాఖ ఆదేశాల మేరకు డివిజన్ లో పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 వ డివిజన్ బూత్ ప్రెసిడెంట్ దండి జగదీష్ . దినేష్, రణధీర్, నవీన్ తేజ, సుమంత్, రామ్ తేజ్, మహేష్ పాలగొన్నారు

## పెండింగ్ రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి




**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్16 :-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలలో రావల్సిన పెండింగ్ రీ అంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్బి జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబరు14వ తేది సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు,రీ అంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండడం వల్ల ప్రైవేట్ కళాశాలలు నడపలేని పరిస్థితుల్లో,ఆర్థిక భారంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ ప్రకటనలోతెలిపారు.ఈ నెల 14 నుండి డిగ్రీ,పీజీ కళాశాలలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయని అన్నారు.కళాశాలల బంద్ కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనిఅన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాశాలల యాజమాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థులు విద్యాసంవత్సరం నష్ట పోతారని,సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో విద్యార్థుల పక్షన అన్ని విద్యార్థి సంఘాలు కలిసి పోరాడుతాయని నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగ ప్రసాద్,సతీష్, శ్రీను,లోకేష్,మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు..



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదని,అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయకుండా అణచివేస్తున్నారని ఎమార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్స్ లో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ విభాగాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. నమ్మక ద్రోహానికి గురైన మాదిగలు ఎంతటి త్యాగలకైనా వెనుకాడరని, మాదిగలను మోసం చేసిన వారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటాలు.. వర్గీకరణ అమలు కోసం పునరావృతమవుతాయని, మాదిగ జాతి పోరాటాలకు సిద్ధమవుతోందని, ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం లో తీసుకునే నిర్ణయాలపైనే భవిష్యత్ కార్యాచరణ ఆధారపడి ఉంటుందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన అన్ని పోరాటాల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అందరినీ నమ్మించారని, ఇప్పుడు వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. వర్గీకరణ అమలుపై పాలకులే కుట్ర చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో వికలాంగుల, వృద్ధుల, వితంతుల పింఛన్లు పెంచుతామని హామీలు ఇచ్చి ఇప్పుడు పెంచకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు పోరాటం చేసిన చరిత్ర మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు. వర్గీకరణ కోసం ఈ సమయంలో మందకృష్ణ మాదిగకు తెలంగాణలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వెన్నంటి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్ పీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ మాదిగ, వీహెచ్ పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మైలారం బాలు, మాదిగ ఉద్యోగుల జాతీయ నాయకులు తెడ్డు గంగారాం మాదిగ, సురేశ్ మాదిగ, మైలారం గంగాధర్, మారుతి, గద్దల రమేశ్, సూరజ్, లక్ష్మీగారి భూమయ్య, మహేశ్ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## మాయ మాటలు చెప్పి రెండు తులాల గొలుసు అపహరణ

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ఇంట్లోకి దూరిన దుండగుడు మాయమాటలు చెప్పి మెడలో బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన నగరంలోని న్యూఎన్జీవోస్ కాలనీలో బుధవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న సిద్దిరాములు ఇంట్లోకి వచ్చిన ఒక గుర్తుతెలియని వ్యక్తి మాటామాట కలిపి ఆయన మెడలోని రెండు తులాల గొలుసును లాక్కుని వెళ్లిపోయాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సీసీ పుటేజీ ఆధారంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంఘటనా స్థలానికి సీసీఎస్ టౌన్ ఇన్స్పెక్టర్ సురేశ్, టౌన్ సీఐ శ్రీనివాసరాజ్, ఎస్సై-2 నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా కు ఘన నివాళులు



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 16 :-** బోధన్ పట్టణంలోని పీఆర్టీయు భవన్ లో బుధవారం ప్రొఫెసర్ సాయిబాబా చిత్ర పటానికి మానవ హక్కుల వేదిక నాయకులు,వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాల నేతలు పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు మాట్లాడుతు ప్రొఫెసర్ సాయిబాబా తను జీవితాంతం పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడినారని అన్నారు.అణగారిన వర్గాల ప్రజల గోంతుకగ సాయిబాబా పని చేయడం పాలకవర్గ పార్టీలకు గిట్టలేదని అన్నారు.సాయిబాబా అసమానతలు లేని మానవీయ సమాజం కోసం,ఉన్నత విలువల కోసం పరితపించాడని పేర్కొన్నారు.అక్రమంగా తప్పుడు ఆరోపణలు చేసి కేసులు బనాయించి సుమారు 10 సంవత్సరాలు జైలు శిక్ష వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.90శాతం దివ్యాంగుడైన సాయిబాబా పట్ల కేంద్ర ప్రభుత్వం,మహారాష్ట్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించాయని ఆవేదన వ్యక్తం చేశారు.చివరికి సుప్రీం కోర్టు సాయిబాబా పై పెట్టిన అక్రమ కేసులను కోట్టి వేసిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం రివాజు గా మారిందని అన్నారు.దేశ వ్యాప్తంగా మేథావులను,హక్కుల కార్యకర్త లను అక్రమ కేసుల్లో ఇరికించి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందన్నారు. సాయిబాబా జీవితం పోరాడే వ్యక్తులకు ఆదర్శప్రాయం అని తెలియజేశారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాడమే సాయిబాబా కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఆపరేషన్ కగార్ చర్యలు వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పి. వరదయ్య,అహ్మద్, గౌతం కూమార్, గంగాధర్ అప్పా,గౌస్, సురేష్,మోసీం,పోశెట్టి, సాయికుమార్ లక్ష్మణ్ గౌడ్,నాగరాజు,ఖురేషీ, తదితరులు పాల్గొన్నారు.

## హలో.. మీ సోయాలు తీసుకెళ్లండి..

## కొనుగోలు కేంద్రం నుంచి రైతులకు ఫోన్లు

### విక్రయించిన సోయాను వాపస్ ఇచ్చిన నిర్వాహకులు

### ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

**వేల్పూర్, అక్టోబర్ 15 :** 'హలో..పదిహేను రోజుల క్రితం కొనుగోలు కేంద్రంలో మీరు విక్రయించిన సోయా బాగోలేదట.. అవి పై నుంచి వాపస్ వచ్చినయ్.. వెంటనే కేంద్రానికి వచ్చి తీసుకెళ్లండి..' అంటూ నిర్వాహ కుల నుంచి ఫోన్లు రావడంతో రైతులు కంగుతిన్నారు. కొనుగోలు కేంద్రానికి వెళ్లగా నిర్వాహకులు సోయా బస్తాలను తిరిగి ఇచ్చేయడంపై అన్నదాతలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. వేల్పూర్ మార్కెట్ యార్డులో ప్రభుత్వం 15 రోజుల క్రితం సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, సేకరణ ప్రారంభించింది. దీంతో రైతులు తమకు మద్దతు ధర వస్తుందని సంతోష పడ్డారు. మండలంలోని మోతె గ్రామానికి చెందిన కొందరు రైతులు సోయాలను కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి విక్రయించారు. చెన్ని పట్టించి కాంటా కూడా చేశారు. రెండురోజుల క్రితం రైతులకు కొనుగోలు కేంద్రం నుంచి ఫోన్ వచ్చింది. 'మీరు విక్రయించిన సోయా 60 బస్తాలు రిటర్న్ వచ్చాయి. అవి బాగోలేవట..వచ్చి తీసుకెళ్లండి..' అంటూ కేంద్రం నిర్వాహకులు చెప్పడంతో రైతులు అవాక్కయ్యారు. మంగళవారం కేంద్రానికి వెళ్లిన సదరు రైతులకు 60 బస్తాల సోయాను వాపస్ ఇవ్వగా.. చేసేదిలేక వారు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాల్సి వచ్చింది.

## మాక్లూర్ కేజీబీవీ ఎస్.వో ను

# తక్షణమే తొలగించాలి



### ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మాక్లూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ మాక్లూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ (ఎస్.వో) అనురాధ తన బాధ్యతయుతమైన విధులకు మాత్రమే గాక, ఉపాధ్యాయ వృత్తికే మాయని మచ్చతెస్తున్నారన్నారు. కేజీబీవీ సిబ్బందిని, టీచర్లను, చివరకు జీఈసీవో , డీఈఓ లను కూడా స్కూల్ అసెంబ్లీలో విద్యార్థుల ముందే అనేకసార్లు రాయలేని జుగుప్సాకరమైన బూతుమాటలు తిడుతున్నారన్నారు. సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. టీచర్లకు అక్రమ సంబంధాలు అంటగడుతున్నారన్నారు. పేరెంట్స్ వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఫైన్ ల పేరుతో విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారన్నారు. వినాయక చవితి పండగ పేరుతో 9, 10 ఇంటర్ విద్యార్థుల దగ్గర నుండి 100/- రూపాయలు చొప్పున వసూలు చేశారన్నారు. స్వయంగా ఎస్.వో వేలం నిర్వహించి 10వ తరగతి విద్యార్థులతో 4600/- లడ్డును వేలం పాడించారన్నారు. వేలం పాట పాడకపోతే ఫెయిల్ అవుతారని బెదిరించారన్నారు. పాఠశాలకు సౌకర్యాలు లేవని ప్రభుత్వం, అధికారులు నిధులు ఇవ్వడం లేదని, కాబట్టి విద్యార్థులే డబ్బులు తీసుకురావాలని ప్రార్థన సమయంలో అసెంబ్లీలో చెప్పిందన్నారు. ఇంటర్ విద్యార్థినులను గ్రూపులుగా తన గదికి పిలిపించుకొని "ఎవరైనా ఆఫీసర్లు వస్తే నేను చెప్పినట్టు విని, అదే చెప్పాలని, చెప్పినట్టు వినకపోతే ఫెయిల్ చేస్తానని ఇంటర్, పదవ తరగతి విద్యార్థులను ఇంటర్నల్ మార్కుల పేరుతో భయపెడుతున్నారన్నారు. అకడమిక్ విషయాలపై దృష్టి పెట్టకుండా, టీచర్లను సిబ్బందిని గ్రూపులుగా విడదీసి ఒకరిపై ఒకరికి విద్వేషాలు రగిలించారన్నారు. సిబ్బంది, వర్కర్లపై వేధింపులకు పాల్పడుతుందన్నారు. తను చెప్పినట్టుగా ఫేక్ బిల్స్ రాయట్లేదని అకౌంటెంట్ ను వేధించిందన్నారు. స్కూలు వాట్సాప్ గ్రూప్ లో టీచర్లను, సిబ్బందిని బెదిరిస్తున్నారన్నారు. ఎస్.వో విధుల్లో చేరినప్పటి నుండి తన ప్రవర్తనతో విద్యార్థులు, టీచర్లు, సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఎస్.వో గా విధుల్లో చేరి రెండు నెలల సమయం కూడా కాకుండానే ఇన్ని అరాచకాలు సృష్టించారనీ, తక్షణమే ఎస్.వో ను విధుల నుండి తొలగించాలన్నారు. లేనిచో వివిధ ప్రజా సంఘాలతో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లలిత, అమూల్య, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల అభ్యున్నతికి

# తోడ్పాటు అందించాలి



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
మున్నూరు కాపులు ఇంతకుముందు శీనన్న అధ్యక్షులుగా ఉన్నప్పుడు కలిసికట్టుగా ఉండి మున్నూరు కాపులు అభివృద్ధికి తోడ్పాటు అందించారో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రతి ఒక్క మున్నూరు కాపు సోదరులు మున్నూరు కాపుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని మున్నూరుకాపు సంఘం కార్యదర్శి, మాజీ మేయర్ ధర్మపురిసంజయ్ అన్నారు. జిల్లా మున్నూరు కాపు సంఘంఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్నురు కాపు సంఘంలోదసరా సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణలోభాగంగా ముఖ్య అతిథిగా జిల్లా మున్నూరు కాపుసంఘం సెక్రటరీలు మొదటి మేయర్ ధర్మపురి సంజయ్,దారం సాయిలు, ఆకుల రాజేశ్వర్,16 సంఘాల అధ్యక్షకార్యదర్శులు పాల్గోన్నారు.. ఈ సమ్మేళనం ప్రతిసంవత్సరం దసరా తర్వాత మున్నూరు కాపుసోదరులతో కలిసి అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు.ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ జిల్లా మునూరుకాపుసంఘం అభివృద్ధి కూడా వాళ్ళ సహాయ సహకారాలు అందించాలని కోరారు.